క్లుప్తంగా

నేటి నుంచి శ్రీ రేణుకా ఎల్లమ్మ తిరునాల



ప్రత్యేక అలంకారంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి

గాలివీడు : మండలంలోని నూలివీడు గ్రామంలో వెలసిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి తిరునాల ఆది, సోమవారాల్లో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం రాత్రి అమ్మవారికి చాందినీ బండ్లు, కోలాటాలు, భజనలు ఆర్కెస్ట్రా, బాణసంచా ఏర్పాటు చేయనున్నారు. సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక బోనాలు కార్యక్రమం ఉంటుందన్నారు.

జెడ్‌హెచ్‌డీసీ భూముల సర్వే

ఓబులవారిపల్లె : మండలంలోని జెడ్‌హెచ్‌డీసీ భూముల సర్వేను శనివారం రెవెన్యూ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పీర్ మున్నీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని చిన్నఓరంపాడు, పెద్దఓరంపాడు రెవెన్యూ పరిధిలోని జెడ్‌హెచ్‌డీసీ భూముల సర్వే నిర్వహిస్తున్నామన్నారు. సర్వే అనంతరం నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ శ్రీనివాసులు, సర్వేయర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ బీమా ఓ వరం



వైఎస్‌ఆర్ బీమా నగదును సుగుణమ్మ కుటుంబ సభ్యులకు అందజేస్తున్న దృశ్యం

సంబేపల్లె : కుటుంబ పెద్ద మరణించిన తర్వాత కూడా ఆయా కుటుంబాలకు వైఎస్‌ఆర్ బీమాతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేయూతనివ్వడం గొప్ప వరమని మండల కన్వీనర్, సర్పంచ్ ఉదయకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగిరెడ్డిగారిపల్లె పంచాయతీ మొటుకువాండ్లపల్లెకు చెందిన సుగుణమ్మ మృతి చెందడంతో ఆమె అంత్యక్రియల కోసం వారి కుటుంబ సభ్యులకు ఆ గ్రామ సచివాలయంలో శనివారం వైఎస్సార్ బీమా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది నరేష్, సుప్రియ పాల్గొన్నారు.

యువకుల రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

రాజంపేట రూరల్ : ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్‌టీఆర్ 40వ జన్మదినం సందర్భంగా రాజంపేట ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో అభిమానులు శనివారం రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీహరినాయుడు, సుకుమార్‌చౌదరి, చంద్రబాబునాయుడు, కేశవ, వాసుదేవరాజు పాల్గొన్నారు.

అన్నదానం మంచి కార్యం



అన్నదానం చేస్తున్న మానవత సంస్థ సభ్యులు

చిట్వేలి: విశేష దినాలు, పర్వదినాలలో పేదల ఆకలిని తీర్చడం అందరూ బాధ్యత తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పందికాళ్ల మణి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంఈఓ కార్యాలయ ప్రాంగణంలో మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం యాచకులకు, అనాథలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. మానవతా చైర్మన్ చొడవరం సురేంద్రరెడ్డి, అధ్యక్షుడు కంబగిరి మునిరావు, సీహెచ్‌సీ సభ్యులు ఇంతియాజ్ అహ్మద్, నరసింహులు నాయుడు, ఆంధ్రయ్య, నాగయ్య, నారాయణ, సాయిరాం పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా ఉపాధి పనులు గుర్తించాలి



మాట్లాడుతున్న నేతి ఆంజనేయులు

వీరబల్లె (రాయచోటిటౌన్) : గ్రామ సభల ద్వారా జాతీయ ఉపాధి హామీ పనులను గుర్తించాలని సానిపాయి సర్పంచ్ నేతి ఆంజనేయులు అధికారులను కోరారు. శనివారం నిర్వహించిన గ్రామ సభలో అధికారులతో కలసి ఉపాధి హామీ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా జాతీయ ఉపాధి హామీ పనులను గుర్తించాలని తద్వారా రైతులు మరింత ఆర్థికంగా బలపడతారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గోపీనాథ్‌రెడ్డి, ఎంపీడీవో మల్లీశ్వరి, ఏపీడీ రెడ్డెయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



బండపల్లె రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం : సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్ అని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రామాపురం మండలం బండపల్లె గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందివ్వాలన్నదే జగనన్న ఆశయమన్నారు. పారదర్శకంగా, ఆదర్శంగా జగన్ పాలన కొనసాగుతోందన్నారు.

గడప గడపలో శ్రీకాంత్‌రెడ్డికి జననీరాజనం

ప్రతి ఇంటా ఘన స్వాగతం.. ఆత్మీయ ఆదరణ, ఆప్యాయ పలకరింపులతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బండపల్లె గ్రామంలో వేడుకగా కొనసాగింది. లబ్ధిదారులకు సీఎం రాసిన లేఖలను ప్రతి ఇంటికీ వెళ్లి శ్రీకాంత్‌రెడ్డి అందించారు. సమస్యలను తెలుసుకుంటూ అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తుండటంతో మంచి స్పందన లభించింది. అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని, అర్హులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు.

రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలు

రామాపురం : వైఎస్ జగన్ ప్రభుత్వం రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బండపల్లెలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం నూతన భవన ప్రారంభంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఇందులో భాగంగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారన్నారు. రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని సేవలను పొందాలని కోరారు. ముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలను, మందులను అందిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలతో పాటు అవసరమైన సేవలను అందిస్తారన్నారు. రైతు భరోసా కేంద్రం రైతులకు ఒక దేవాలయంలా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ , మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణ, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, రామాంజులు, మునీర్, ఆంజనేయులు, రఘు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సుందరమైన రహదారులను నిర్మించడమే లక్ష్యం

చిన్నమండెం : గ్రామాలలో సుందరమైన రహదారులను నిర్మించడమే లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలంలోని మల్లూరు-మోటకట్ల రోడ్డు నుంచి బంగారువాండ్లపల్లెకు రూ.5 లక్షల సీఎండీఎఫ్ నిధులతో పూర్తి చేసిన సిమెంట్‌రోడ్డు ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ శ్యామ్‌చంద్ర, వైస్ ఎంపీపీ ఏజాస్‌ఆలీఖాన్, కాంట్రాక్టర్ మేఘనాథ్‌రెడ్డి, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు చుక్కా అంజనప్ప పాల్గొన్నారు.

వలంటీర్లు ప్రభుత్వ సైనికులు

- ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి



వలంటీర్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు(రాజంపేట) : వలంటీర్లే ప్రభుత్వ సైనికులని ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన వలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో వలంటీర్లు చేసిన సేవలు మరువలేనివన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు నియమితులైన వలంటీర్లు చేసిన సేవలతో దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో వలంటీర్ల పాత్ర ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్, నాగిరెడ్డిపల్లె అర్బన్ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మండల కో-ఆప్షన్ సభ్యుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి, దళిత నేతలు పెనుబాల నాగసుబయ్య, ఆర్ముగం విశ్వనాథ్ కాకిచంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు అరిగెల నాని, మాజీ ఏజీపీ షేక్ తదితరులు పాల్గొన్నారు.

వరంగా మారిన వైఎస్సార్ జలకళ పథకం



వైఎస్సార్ జలకళ పథకంలో వేసిన బోర్లను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రామాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళ పథకం రైతులకు వరంగా మారిందని చిట్లూరు సర్పంచ్ రామాంజులు, ఉప సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సహాయ సహకారాలతో రామాపురం మండలంలోని చిట్లూరు గ్రామంలో వైఎస్సార్ జలకళ పథకంలో భాగంగా సహదేవ పొలంలో వేసిన ఉచిత బోరును ప్రారంభించారు. వారు మాట్లాడుతూ బీడు భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు వైఎస్సార్ జలకళ ఉపయోగపడుతుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వర్షాధారంపైనే ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారని చెప్పారు. అలాంటి పరిస్థితిలో ఈ జలకళ పథకం చిన్న , సన్నకారు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హరినాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్‌నాయకులు ఆదిరెడ్డి, శంకర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శివశంకర్, సంజీవ బాబు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి



అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కల్పిస్తున్న ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు

సిద్దవటం : ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు తెలిపారు. సిద్దవటం మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కూలీలు శనివారం ఉపాధి పనులు నిర్వహిస్తుండగా ఒంటిమిట్ట సీఐ, పోలీసు సిబ్బంది అక్కడికి వెళ్లి అసాంఘిక కార్యకలాపాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు తమ ఇంటిలో ఎలాంటి మారణాయుధాలు ఉంచుకోరాదన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లల చదువుల పట్ల దృష్టి సారించి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంటు పుల్లయ్య, ఉపాధి కూలీలు, ప్రజలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు హద్దులు చూపండి



తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్న కొల్లావారిపల్లి దళితులు

రాజంపేట రూరల్ : సొంత గృహాలు లేని తమకు గృహనిర్మాణాలు చేపట్టేందుకు స్థల సరిహద్దులను చూపాలని కొల్లావారిపల్లి దళితవాడ ప్రజలు తహసీల్దార్ ముద్దా సుబ్రమణ్యంరెడ్డిని కోరారు. కొల్లావారిపల్లి దళితవాడలోనీ దళితులు అధిక సంఖ్యలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కత్తి నరసింహులు ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చారు. తమకు సర్వే నెంబరు 386లో జగనన్న కాలనీ పేరుతో మంజూరు చేసిన స్థల సరిహద్దులను చూపాలని కోరారు. అదే విధంగా శ్మశాన వాటికకు కేటాయించిన సర్వే నెంబరు 487లోని తోపు పోరంబోకు స్థలాన్ని తమకు అప్పగించాలని కోరారు. ఆదివారం మీ గ్రామానికి వచ్చి మీ సమస్యలు పరిష్కరించి మీకు స్థలం హద్దులు చూపిస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో హరిప్రసాద్, ఎం.జయరామయ్య, ఎం.ఈశ్వరయ్య, చంటెమ్మ, సుశీల, రాజమ్మ, యానదయ్యతో పాటు కొల్లావారిపల్లి దళితులు ఉన్నారు.

మళ్లీ కొలతలు వేయిస్తాం



స్థానికులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రేమంత్‌కుమార్

రాయచోటిటౌన్ : మళ్లీ కొలతలు వేయిస్తాం ఏదైనా తేడాలు వస్తే మీ భూమి మీకు ఇస్తాం లేదంటే ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అప్పగిస్తామని రాయచోటి తహసీల్దార్ ప్రేమంత్‌కుమార్ అన్నారు. శనివారం రాయచోటి పట్టణం గున్నికుంట్ల రోడ్డులోని 380 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉందని శుక్రవారం తమ అధికారులతో కలసి సర్వే నిర్వహించి ఆ సర్వే నంబరులో ఉన్న 1.13 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. వెంటనే ఆ భూమిని కాపాడేందుకు కంచెను ఏర్పాటు చేయడానికి సిద్ధమయ్యారు. శనివారం ఉదయం కంచె ఏర్పాటు చేస్తుండగా ఆ భూమికి సమీపంలోని కొందరు వ్యక్తులు ఈ భూమికి చెందిన రికార్డులు అన్నీ తమ దగ్గర ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ అక్కడికి వెళ్లి అడ్డుపడుతున్న వారితో మాట్లాడారు. జిల్లా సర్వేయర్‌తో రీ సర్వే చేయిస్తామని మీదే అని తేలితే అప్పగిస్తామని లేదంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి సర్వేయర్ రెడ్డెప్ప, సీనియర్ అసిస్టెంట్ వినీత్‌కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మామిడి చెట్లు నరికిన వారిపై చర్య తీసుకోవాలి



నరికేసిన మామిడి చెట్లను చూపుతున్న సీపీఐ నాయకులు

సుండుపల్లె (రాయచోటిటౌన్): సుండుపల్లె మండల పరిధిలోని మటుకువారిపల్లెలో రెండిచెర్ల వెంకటరమణ అనే రైతుకు చెందిన భూమిలో నాటిన మామిడి చెట్లను నరికేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుక్కే విశ్వనాథ. నాయక్, జనసేన పార్టీ నాయకుడు రామ శ్రీనివాస్ కోరారు. శనివారం వారు నరికేసిన మామిడి చెట్లను పరిశీలించారు. బాధిత రైతుకు న్యాయం చేయకపోతే ఆందోళన చేస్తామన్నారు. లేదంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఓబులేసు, రాజా, సలీం, నాగార్జున, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు రైల్వేలైన్ సాధనకోసం పాదయాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పి.యల్.నరసింహులు

రాయచోటి అర్బన్ : కడప -బెంగళూరు రైల్వేలైన్ సాధన కోసం ఈనెల 25వ తేదీ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.యల్.నరసింహులు తెలిపారు. శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ప్రజాసంఘాల నేతలతో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం కారణంగా కడప- బెంగళూరు రైల్వేలైన్ నిర్మాణం కలగానే మిగిలిపోయిందన్నారు. 2006లో అప్పటి సీఎం వైఎస్‌ఆర్ హయాంలో ప్రారంభమైన పనులు నేటికీ నత్తనడకన సాగుతూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ, గౌరవాధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు మండెం సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

ఏపీ మోడల్ కాలేజీలో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లిలోని ఏపీ మోడల్ కాలేజీలో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రేఖ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సులలో ప్రవేశం కోసం అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 22వ తేదీ నుంచి జూన్ 7వ తేది వరకు గడువు ఉందన్నారు. పదోతరగతి మార్కుల ఆధారంగా ఇంటర్మీడియట్‌లో ప్రవేశం ఉంటుందని ఆమె తెలిపారు.

మల్లికార్జునుడికి ముఖ, పానిమట్ట కవచం బహూకరణ



చైర్మన్‌కు కవచాలు అందజేస్తున్న మహేష్

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని రాఘవరాజపురంలో వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారికి శనివారం అన్నదానం మహేష్‌శర్మ దంపతులు ముఖ, పానిమట్టాలకు కంచు, వెండి కవచాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యర్రంరెడ్డి రవిచంద్రారెడ్డి, నిమ్మకాయల పవన్, మెంబర్లు పాల్గొన్నారు.

రేపటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

రాయచోటి అర్బన్ : ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు పట్టణంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిల్ సభ్యు లు, కో-ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్, సచివాలయం, అన్నిశాఖల అధికారులతో పాటు వలంటీర్లు పాల్గొంటారన్నారు.

బీజేపీ నంద్యాలజిల్లా ఇన్‌చార్జిగా రమేష్‌నాయుడు

రాజంపేట టౌన్ : భారతీయ జనతాపార్టీ నంద్యాల జిల్లా ఇన్‌చార్జిగా ఆ పార్టీ రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడు నియమితులయ్యారు. ఈ విషయాన్ని ఆయన శనివారం ఇక్కడి విలేకరులకు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పచెప్పిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు.

భూ వివాదంలో ఇరు వర్గాల ఘర్షణ

ఒంటిమిట్ట : మండలంలోని ఇబ్రహీంపేట గ్రామం పరిధిలో ఓబులేసు కోన ప్రాంత సమీపంలో శనివారం భూ వివాదంపై ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. స్థానికుల వివరాల మేరకు. ఓబులేసు కోన ప్రాంతం సమీపంలో కూడ్ల ఓబుల్‌రెడ్డి, మట్లి నారాయణరెడ్డి అనే ఇద్దరి మధ్య భూమి విషయమై మనస్పర్థలున్నాయి. ఐదు రోజుల నుంచి వీరి మధ్య వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం ఈ వివాదం తారాస్థాయికి చేరుకుని ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఒకరికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు వెళ్లినట్టు సమాచారం. ఈ ఘర్షణ పై స్థానిక పోలీసులను వివరాలు అడగ్గా గాయపడిన వ్యక్తి కడప రిమ్స్‌కు వెళ్లారని, అక్కడి నుంచి వివరాలు ఇంకా అందలేదని తెలిపారు.

ఇంటర్‌లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోండి

పెనగలూరు : మండలంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సహజబ్లెస్సీ తెలిపారు. మోడల్ స్కూల్‌లో ఎంపీసీ, బైపీసీ, సిఈసీ గ్రూపులలో ఉచిత విద్య అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 22వ తేది నుంచి జూన్ 7వ తేదీ వరకు గడువు ఉందన్నారు. పూర్తి వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు.

ఆలయాలకు విద్యుత్ ఢమరుకాలు వితరణ



ఆలయానికి విద్యుత్ ఢమరుకాలను అందజేస్తున్న దాత రెడ్డప్పరెడ్డి

చిన్నమండెం : మండలంలోని దేవగుడిపల్లె గ్రామ పంచాయతీలోని ప్రముఖ ఆలయాలైన శ్రీ మండెం లక్ష్మీ నరసింహస్వామి, ఆంజనేయస్వామి, దేవగుడిపల్లె గ్రామ ఇలవేల్పు పెద్దయ్యస్వామి, కొత్తపల్లి గ్రామంలోని మల్లూరు ఆలయాలకు జల్లావాండ్లపల్లెకు చెందిన భక్తుడు రెడ్డప్పరెడ్డి ఒక్కొక్క ఆలయానికి రూ.14,500 విలువ చేసే విద్యుత్ ఢమరుక వాయిద్యాలను అందజేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.

ప్రత్యేక పూజలు

వేణుగోపాలస్వామి ఆలయంలో..



ప్రత్యేక అలంకారంలో వేణుగోపాలస్వామి

పెనగలూరు: పెనగలూరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 29వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో గ్రామస్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మూలవిరాట్‌ను తులసి ఆకు మాలలతో అలంకరించినట్లు ఆలయ పూజారి చంద్రశేఖర్ శర్మ, గ్రామ పురోహితుడు చెంచు సుబ్బనరసయ్యులు

వేంకటేశ్వరాలయంలో..



ప్రత్యేక పూజలందుకుంటున్న శ్రీ వేంకటేశ్వరస్వామి

సంబేపల్లె : మండలంలోని అడవికమ్మపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి మూలవిరాట్‌మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకులు పలు పూజాది క్రతువులను నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

మండెం లక్ష్మీనరసింహస్వామికి..



ప్రత్యేక అలంకరణలో శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి

చిన్నమండెం : మండలంలోని దేవగుడిపల్లె పంచాయతీ జల్లావాండ్లపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో..



ప్రత్యేక అలంకారంలో దర్శనమిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి

లక్కిరెడ్డిపల్లి : రాయచోటి-వేంపల్లి రహదారి మార్గంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకులు వెంకటనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. రామాపురం రోడ్డు మార్గంలోని గద్దగుండ్ల రాచపల్లి సమీపంలోని నామాల గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు అయ్యప్పస్వామి ఆలయంలో అలాగే విశ్వభారతి హైస్కూల్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి



పూజలు అందుకుంటున్న వెంకన్న

రైల్వేకోడూరుఅర్బన్ : రైల్వేకోడూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అర్చకుడు మణికంఠశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మూలవిరాట్‌కు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే ప్రత్యేక అలంకారం చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంచుతుంది



స్పోకన్ ఇంగ్లిష్‌లో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు శ్రీహరిసాయి

సిద్దవటం : పుస్తక పఠనం వల్ల విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచడమే గాకుండా కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం ఎంతైనా ఉంటుందని సిద్దవటం గ్రంథాలయాధికారి క్ష్మీనారాయణమ్మ తెలిపారు. సిద్దవటం గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా శనివారం ఆమె విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి రోజు గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి మేధాశక్తిని పెంపొందించుకోవచ్చన్నారు. ఉపాధ్యాయుడు శ్రీహరి సాయి విద్యార్థులకు స్పోకన్ ఇంగ్లిష్‌లో శిక్షణ ఇచ్చారు.

రేపు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

రాయచోటి అర్బన్ : ఈనెల 22వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా తెలిపారు.